## చెట్లు పెంచండిభూతాపాన్ని తగ్గించండి.కౌన్సిలర్ మద్దిలేటి.



అయిజ (శివసూర్య )ఎల్ నినో ప్రభావం గురించి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అయిజ మున్సిపాలిటీ కౌన్సిలర్ మద్దిలేటి, రైతు సోదరులకు ఎల్ నీనో గురించి వివరించారు. భూమి వేడెక్కడంతో ప్రతికూల వాతావరణం లో ఈ ప్రభావం ఏర్పడుతుందని తెలిపారు. ముఖ్యంగా గత 30 సంవత్సరాలుగా చెట్ల పెంపకం గణనీయంగా తగ్గిపోయిందని, చెట్లు నరకడం విపరీతంగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తపరిచారు. భూమికి ఆకాశానికి మధ్యన భూతాపం పెరగకుండా,ఒక పొర ఏర్పాటు ఉంటుందని, దానిని ఓజోన్ పొరగా పిలవబడుతుందని శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తెలుపుతూ ఉంటారు. ఈ ఓజోన్ పొర దెబ్బ తినడం వల్ల, ఎల్ నీనో ప్రభావం తీవ్రం అయిందని, దానివల్ల వర్షాలు సరిగ్గా కురవక పాడిపంటలు పై తీవ్ర ప్రభావం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి, ఈ విషయాల గురించి అవగాహనా కలిగి ఉండాలని ఈ సందర్భంగా మద్దిలేటి తెలిపారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం మాత్రమే కాదు, వాటి పెరుగుదలకు కూడా తోడ్పడాలి. చెట్లు పెంచి పెరుగుదలకు తోడ్పడినప్పుడే ఈ వాతావరణ పరిస్థితులను అధిగమించగలుగుతాం. రైతులు ప్రతి ఒక్కరూ సుఖంగా జీవించగలుగుతారు. అలాగే ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారులుఎల్ నీనో ప్రభావం గురించి, పూర్తిస్థాయిలో రైతులకు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని, ప్రతి వ్యవసాయ అధికారి అందరికీ తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.అందుకే ప్రతి ఒక్కరూ చెట్లను నాటండి, చెట్లు పెరగడానికి అందరూ తోడ్పాటు అందించాలని ఆయన తెలిపారు.

## మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులకు ఆట కిట్లు పంపిణీ చేసిన "అనపాన"



మెళియాపుట్టి, శివ సూర్య జులై 24: మెగా పేరెంట్స్ డే సందర్భంగా మెళియాపుట్టి పాఠశాల విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 4.0 మెగా పేరెంట్స్ డే సమావేశం లో భాగంగా శుక్రవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, నలంద పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి నిర్వహించిన మెగా పేరెంట్స్ డే మీటింగ్ లో జిల్లా టిడిపి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన. రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా పురోగతి, పరీక్షల ఫలితాలు, నేర్చుకునే సామర్థ్యం, పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా, సంక్షేమ పథకాలు, డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా వివరించి , పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక జడ్పీ హైస్కూల్లో ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన (టాపర్స్ కు) విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా సత్కరించారు. నలంద పబ్లిక్ స్కూల్ లో ఎల్కేజీ,యూకేజీ పిల్లలకు , 1 వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఆడుకోవటానికి అవసరమైన టోయ్స్ ప్లే కిట్స్, స్పోర్ట్స్ కిట్స్(క్రీడ పరికరాలు)ను శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సౌజన్యంతో నలంద పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి, పిల్లలకు అనపాన.రాజశేఖర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి. ఎస్. ఆర్. వి మహాలక్ష్మి, గేదెల గోవిందరావు, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జె జె ఎస్ ప్రతాప్, విద్యా కమిటీ చైర్మన్లు బూరగాన చినబాబు, మల్లిపెద్ది శ్రావ్య, మండల ఐటీడీపీ అధ్యక్షులు దుక్క శంకర్ రెడ్డి, టిడిపి గిరిజన నాయకురాలు బైరసింగి. ధరణి, ఎరుసు.శ్రీనివాస రెడ్డి,ఒట్టి కుళ్ళ చక్రి, పొట్నూరు మోహనరావు, రిటైర్డ్ టీచర్ రాజమోహన్ మాస్టర్, గాలి రామారావు, శ్రీరామ్ చాణిక్య, ఉలాస. రామారావు, డోల క్రాంతి కుమార్, చిప్పాడా జ్ఞానేశ్వర రావు, గాలి రామకృష్ణ,శంకర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల హొళగుంద లో మెగాౄవీ 4.0 విజయవంతం..!

విద్యార్థులకు చదువు భారం కాదు, భవిష్యత్తుకు బలమైన ఆస్తి : ఎం ఈ ఓ కబీర్ సాబ్





హొళగుంద శివసూర్య న్యూస్ జులై 24:జిల్లా పరిషత్ పాఠశాల, హొళగుంద లో మెగా ౄవీ 4.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ పిల్లల విద్యా ప్రగతిని ఉపాధ్యాయులతో చర్చించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శివశంకర్ గౌడ్ గారు, శ్రీ మిక్కిలినేని శ్రీనివాస్ గారు హాజరయ్యారు. అలాగే రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.కార్యక్రమంలో విద్యార్థుల అభ్యాస పురోగతి, హాజరు, ప్రతిభ, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల విద్యా అభివృద్ధిని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని తల్లిదండ్రులు ప్రశంసించారు.తల్లిదండ్రుల కోసం పలు సరదా ఆటలు నిర్వహించగా వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి సహపంక్తి భోజనం స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, షూస్ తదితర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పాఠశాలలో సాంకేతిక విద్యతో పాటు వృత్తి విద్యకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి చిన్నారిని ఇంటి వద్ద ఉంచకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ (ాపీజ) చైర్మన్, కమిటీ సభ్యులు, సీఆర్పీలు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంగరాజుపురం సచివాలయంలో రైతులకు ఎరువులు పంపిణీ



మెళియాపుట్టి, శివ సూర్య జులై 24: మెళియాపుట్టి మండలం గంగరాజుపురం గ్రామపంచాయతీ పెద్ద జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు రైతు సేవ కేంద్రం లో రైతులకు మొదటి విడతగా ఖరీఫ్ సీజన్ కు అవసరమైన యూరియాను(ఎరువులను) ఏ పీ ఏ ఐ ఎం ఎస్ యాప్ ద్వారా అగ్రికల్చర్ అసిస్టెంట్ త్రినాధ రావు నమోదు చేసి రైతాంగానికి ఎరువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి వట్టికూల శంకరరావు, నీటి సంఘ డైరెక్టర్ వట్టికూల ఇంద్రజిముడు, ఇసై సవరయ్య , ఒరిసి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మెళియాపుట్టి జడ్పీ హైస్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే మీటింగ్



మెళియాపుట్టి, శివ సూర్య జులై 24: మెళియాపుట్టి మండలంలోని 107 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం నిర్వహించారు. స్థానిక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ మీటింగ్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. సమావేశాల్లో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, పాఠశాల మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా నాణ్యత మెరుగుదల, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు పాఠశాలల తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారులు సవర దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభరావు పర్యవేక్షించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు అభినందనలు తెలియజేశారు.ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ ద్వారా పాఠశాల--తల్లిదండ్రుల మధ్య అనుబంధం మరింత బలోపేతమై, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని మండల విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నర్సింగ్ ప్రసాద్ బండా, తాసిల్దార్ బడే పాపారావు, అధి కారులకు, కోసమాల పిఎసిఎస్ చైర్మన్ సలాన మోహనరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, శ్రీకాకుళం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖరరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎరుసు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎం పి యు పి స్కూల్ నందు అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విద్యాభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం

అంగవైకల్యంతో ఉన్న విద్యార్థులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందించిన దాతలు



మెళియాపుట్టి, శివ సూర్య జులై 24: పాతపట్నం కేంద్రంలోని ఆల్ ఆంధ్ర రోడ్డులో ఉన్న ఎం పి యు పి పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం శాసనపురి మహేశ్వరరావు, పరమేశ్వరి దంపతులు తమ



ఆర్థిక సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులను స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే నూతన తరగతి గదులను పరిశీలించి, వాటి నిర్మాణానికి సహకరించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంలో ఇలాంటి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. అనంతరం అంగవైకల్యంతో ఉన్న విద్యార్థులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ ట్రై సైకిళ్లు విద్యార్థుల విద్యాభ్యాసం, రాకపోకలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. "ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే సందర్భంగా దాతలు అదనపు తరగతి గదులను అందించడం, అంగవైకల్యంతో ఉన్న విద్యార్థులకు ట్రై సైకిళ్లను అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని దాతలు ముందుకు రావడం అభినందనీయం. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దాతలు శాసనపురి మహేశ్వరరావు, పరమేశ్వరి దంపతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



మెళియాపుట్టి శివ సూర్య జులై 24: పాఠశాలలోనే విద్యార్థులందరికీ సర్వతోముఖాభివృద్ధికి సాధ్యపడుతుందని మండల అధికారులు,కూటమి నాయకులు తెలిపారు.శుక్రవారం మెళియాపుట్టి మండలం కోసమాల జడ్పీ హైస్కూల్, మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోసమాల పిఎసిఎస్ చైర్మన్ సలాన మోహనరావు , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బొచ్చు ప్రసాదరావు, యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .... ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మెగా పీటీఎం 4.0 కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. అందులో ప్రధానంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సవలాపురం జ్ఞానేశ్వరరావు, జి గౌతమి, మండల పరిషత్ పాఠశాలలో చైర్మన్ సోలాపురం కవిత ఆధ్వర్యంలో 4.0 జరిగాయి.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,కూటమి నాయకులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్య వ్యవస్థ లో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పాత్రను గూర్చి కొనియాడారు.విద్యకు కూటమి ప్రభుత్వం అధికమొత్తంలో నిధులు కేటాయిస్తున్నట్టు అందులో భాగంగా ఇటీవల తల్లికి వందనం నిధులు జమ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉపాధి హామీ ఎపిఓ తెంబూరు రవి, జొన్న మోహనరావు, జొన్న హేమంత్, అట్ల ఆనందు, దీర్ఘాసి రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి పద్మనాభం,దేవేందర్,తదితర తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యాగ్ని హోమంలో వరుణయాగం నిర్వహించిన అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జులై 24 : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ సమీపంలోని శ్రీ గురు ఓంకార పీఠం, శ్రీలేఖ కిరాణా వద్ద గల స్థలదేవత తాయమ్మ అవ్వ దేవాలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం, రైతుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వరుణయాగం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డి.డి.ఎన్.ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సహ కన్వీనర్ ఆచార్య చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో వారి బృందం వేదోక్తంగా నిర్వహించింది.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, రైతులు సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలని సంకల్పంతో ఈ వరుణయాగాన్ని ప్రతిరోజు సుందరకాండ దేవి పురాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శయన ఏకాదశి సందర్భంగా గుంటి రంగనాథ స్వామి ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు



గద్వాల,శివసూర్య జులై 24. జోగులాంబ గద్వాల జిల్లా గురు తాలూకా ఐజ మున్సిపాలిటీ తుప్పత్రాల గ్రామం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలి -- ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులుజోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ తాలూకా, ఐజా మున్సిపాలిటీ 6వ వార్డు తుపత్రాల గ్రామంలోని శ్రీ గుంటి రంగనాథ స్వామి దేవాలయంలో శయన ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలిపారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, అర్చనలు, నైవేద్యాలు, హారతులు తదితర ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శయన ఏకాదశి మహోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ద్వారా భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు కలుగుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పరిసర గ్రామాల భక్తులతో పాటు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గుంటి రంగనాథ స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చక్రవర్తి చార్యులు విజ్ఞప్తి చేశారు.

## కేశవరంలో ఘనంగా "మన గుడి" కార్యక్రమం డి.డి.ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు



జోగులాంబ, శివసూర్య జులై 23. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం కేశవరం గ్రామంలో "మన గుడి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.డి.ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు పాల్గొని శ్రీ చెన్నకేశవ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో చక్రవర్తి చార్యులు ప్రసంగిస్తూ, సనాతన ధర్మ పరిరక్షణలో ఆలయాల పాత్ర ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు చెమటకు గౌరవంగా..
# పొలంలో కేటీఆర్ జన్మదిన సంబరాలు

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

వ్యవసాయ క్షేత్రంలో వినూత్నంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లింగారెడ్డిగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ భీశ్వ మాధవి -- రామకృష్ణ దంపతుల వ్యవసాయ క్షేత్రంలో వినూత్నంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,




కార్యకర్తలు, గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. రైతును గౌరవించే భావనతో వ్యవసాయ క్షేత్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేటీఆర్ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ స్త్రీ శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మండల, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యుఐ, బీసీ జనసేన విద్యార్థి విభాగం



)దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సభ్యుడు ఆకాష్ నాయక్ , ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్,ఎన్ ఎస్ యు ఐ , బిలాల్ , బీసీ జనసేన విద్యార్థి విభాగం అఖిల్ ,పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించడం విద్యార్థుల ఆందోళనకు లభించిన మద్దతుకు నిదర్శనమని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధంగా పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని విమర్శించారు.విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థి సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్,శివ రాంచరణ్, రోహిత్ సృజన్ ,వంశీ ,రహన్ ,ప్రవీణ్ వికాస్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు నూతన్ హర్షిత్, గణేష్, పవన్, సాయి చవాన్, మరియు విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన
## జర్నలిస్టు బొమ్మరబోయిన వెంకన్న మాతృమూర్తి మృతి.

టీయూడబ్ల్యూజే నల్లగొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్ పరామర్శ, సంతాపం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొమ్మరబోయిన వెంకన్న మాతృమూర్తి పరమపదించారని తెలియజేయడానికి చింతిస్తున్నాం. ఆమె మరణం పట్ల టియుడబ్ల్యుజే నల్లగొండ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, జర్నలిస్టు మిత్రులు వెంకన్న, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్, వంశీ సంతాపం తెలిపి పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం బొమ్మర బోయ వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

# ఆపదలో ఆపన్న హస్తం..

కె టి ఆర్ పుట్టిన రోజు సందర్భంగా బియ్యం నిత్యవసర సరుకులు పంపిణి..



వాజేడు, వాజేడు మండలం లోని ధర్మవరం గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతూ నడవలేని స్థితి లో ఉన్న గార సర్వేశ్వర్ రావు కు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ పుట్టిన రోజు సందర్బంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గార తిరుపతి అధ్యక్షతన బియ్యం నిత్యవసర సరుకులు పంపిణి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో బొల్లె శేషుకుమార్, గార రవికుమార్, గార నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# వాతావరణ మార్పులకు
# అనుగుణంగా రైతులు పంట సాగు చేయాలి.

--- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ..



వనపర్తి ప్రతినిధి జులై 24: వ్యవసాయ రంగంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. శుక్రవారం పానగల్ మండలంలోని రాయిన్‌పల్లి, బుసిరెడ్డిపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడంతో పాటు, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ వాతావరణ సహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. అలాగే, భూమి ఆరోగ్యం పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మట్టి నమూనాలను క్రమం తప్పకుండా పరీక్షించి, భూసార పరీక్షల నివేదికల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. భూసారాన్ని కాపాడడం ద్వారా దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయం స్థిరమైన అభివృద్ధి దిశగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పీడీ డీఆర్డీ ఓ ఉమాదేవి, తహసిల్దార్, ఎంపీడీఓ, క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మండలం, రూరల్ ప్రాంతాల లబ్ధిదారులకు
## సిఎంర్ఫ్ , కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన
## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి : సత్తుపల్లి మండలం సత్తుపల్లి రూరల్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సిఎం రిలీఫ్ ఫండ్) మరియు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎం రిలీఫ్ ఫండ్ కింద 37 మంది లబ్ధిదారులకు రూ.16,18,900 విలువైన చెక్కులను, కళ్యాణ లక్ష్మి పథకం కింద 71 మంది లబ్ధిదారులకు రూ.71,08,236 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూత అందుతోందని, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా గారు, వైస్ చైర్మన్ బొంతు సుమలత , చైర్మన్ దోమ ఆనంద్ బాబు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చేన్నారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యాకర్తలు మరియు అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాలుగోన్నారు.

## నీట్ పేపర్ లీక్‌పై నిరసన.. కేంద్ర విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయాలని తాటి డిమాండ్

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో ఆందోళన



అన్నపురెడ్డిపల్లి, జూలై 24: అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ ఘటనలను నిరసిస్తూ, అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గారు పాల్గొని మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్ ఘటనలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని అన్నారు. పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీక్‌లు, పరీక్షల నిర్వహణలో లోపాల కారణంగా అనేక మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు.నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పేపర్ లీక్ ఘటనలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ గారు, దీ=ా నాయకులు వేముల హరీష్ గారు , మామిళ్లపల్లి లక్ష్మణరావు గారు , సన్నేపల్లి సుధాకర్ గారు,అయిలూరి కృష్ణా రెడ్డి గారు, కారం శివ గారు, తేజావత్ శివ గారు , భూపతి నరసింహారావు గారు , చెరుకూరి ప్రసాద్ గారు , అచ్చన రామకృష్ణ గారు , వద్ది వెంకటేష్ గారు , జూపల్లి కిరణ్ గారు , నున్నా గోపాలరావు గారు, తేజావత్ వస్రం గారు, వీరబోయిన సీతారాం గారు, చెన్నుబోయిన సత్యం గారు, అన్నపరెడ్డి సుబ్బారావు గారు, ఇనప్పనూరి రాంబాబు గారు, చల్లా రమేష్ గారు,సంతోష్ గారు , మహంకాళి తిరుపతయ్య గారు, బేతి శివ గారు , ాఖ సుభాని గారు, మహమ్మద్ అలీ గారు, అగ్గి కార్తీక్ గారు, ఇస్లావత్ లక్ష్మీ గారు, తొల్లెం మల్లేష్ గారు ,తిరుపతిరావు గారు, ఇటుకల హరి గారు , సత్యం గారు , బుడెన్ గారు ,తాటి సూర్యం, శనగరపు వెంకటేశ్వర్లు, వాడే రాంబాబు,గాలం బాలాజీ,కలంగి లక్ష్మణరావు, సవలం వెంకటేశ్వర్లు,నరేష్, ఈసం అంజి, గద్దం గోపి, మెచ్చు గోపాల్, ఇటుకల సత్యం, మడి సూర్యం, లకావత్ సత్య, ముత్యాల రాము, పర్స నాగేశ్వరావు, దారావత్ శంకర్, బొప్పి ముత్తు, గుణగంటి శ్యామ్,ఇనుపనూరి సంతోష్,కారం రమేష్, కొర్స నాగరాజు, మడకం సంపత్ కుమార్, బాబురావు, బలరామ్, శివాజీ, గౌర వెంకటేష్, సవలం ప్రకాష్, చెన్నారావు, సర్వేషరావు, గౌర. వెంకన్న,కారం రాజులు, నర్సింగ్ సుధాకర్, కాసాని శ్రీను, ఉసెన్, నరసింహారావు,సున్నం వెంకట్, యుకె.విజయ్,వాడే వెంకటేష్, తాటికొండ బ్రహ్మాశీ, బత్తుల రామస్వామి,చిన్నం నాగేష్, బోలె నరసింహారావు,అచ్చన కృష్ణ, సుందరం,రమేష్,రామకృష్ణ వందలాదిగా పార్టీ శ్రేణులు , కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలి.

- బుర్ర ఉపేంద్ర సాహు, - బి. ఎస్. పి. జిల్లా అధ్యక్షులు.



ఖమ్మం : :నీట్ పరీక్ష పత్రాల లికేజికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు డిమాండ్ చేశారు. ఢిల్లీ లో విద్యార్థుల పై పోలీసుల లాఠి ఛార్జ్ నీ వ్యతిరేకిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లికేజి వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని, అనేకమంది విద్యార్డులు మళ్ళీ సీటు రాదేమోననే భయం తో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని అన్నారు. తక్షణమే విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు. దేశంలో ఏ పోటీ పరీక్షలు జరిగినా, ఉద్యోగ అర్హత పరీక్షలు జరిగినా ఆ పరీక్ష పత్రాలు లీక్ అవుతున్నాయని, బజార్లో, జిరాక్స్ సెంటర్ లలో పరీక్ష పత్రాలు అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ విధంగా పరీక్ష పత్రాలు అమ్ముకోవడం వలన కష్ట పడి చదివిన పేద విద్యార్థులు చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలను బలితీసుకుంటున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ, విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. ఢిల్లీ లో లక్షలాది మంది విద్యార్థులు తమకి న్యాయం చేయాలని, విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలని శాంతియుత నిరసన తెలుపుతుంటే ఢిల్లీ పోలీసులు మరియు పోలీసుల ముసుగులో ఉన్న ఆర్. ఎస్. ఎస్. గుండాలు విద్యార్థులపై లాఠి ఛార్జ్ చేయడం దారుణం అన్నారు. పోలీసులు జరిపిన దాడిలో ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపడి మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. ఓ పక్క విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రధాని పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని, విద్యాశాఖా మంత్రి ఇద్దరూ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. సుప్రీం కోర్ట్ ఈ వ్యవహారాన్ని సుమెటో గా తీసుకొని విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కర్రి కృష్ణ, పార్లమెంట్ ఇంచార్జ్ చెరుకుపల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పల్లెపోగు విజయ్ కుమార్, జిల్లా నాయకులు మిరియాల నాగరాజు, బి. ఉపేందర్, దారెల్లి రమేష్, కారుమంచి నాగరాజు, రావురి రమేష్, వెన్నబోయిన రమేష్, నల్లగట్టు సతీష్, కొమ్ము పూలే, మంద అర్జున్, ఈదర చంటిబాబు, రాజారత్నం, దాసరి రాజశేఖర్, బంక వీరభద్రం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.జై భీములతో... బుర్ర ఉపేంద్ర సాహు, బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం

# ఘనంగా కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు



ఖమ్మం ఖమ్మం కార్పొరేషన్ గౌరవనీయులు మాజీ మంత్రివర్యులబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో మాజీ డిసిసిబి చైర్మన్ పురాకుల నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచేంద్ర రెడ్డి మాజీ సుడా చైర్మన్ బస్సు విజయకుమార్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్ణాటక కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ మరియు మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఖమ్మం మమత హాస్పిటల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది అదేవిధంగా 15వ డివిజన్ పుట్టకోట ప్రైమరీ స్కూల్ నందు యూత్ నాయకుడు గాదె అనిల్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు 200 స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. 53వ డివిజన్ గాయత్రి మానసిక వికలాంగుల సదన్ నందు కేక్ కట్ చేసి పిల్లలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూఈ రోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి జన్మదినం సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది.కేటీఆర్ గారు రాజకీయాలను కేవలం అధికారానికి పరిమితం చేయకుండా, ప్రజా సేవను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న నాయకుడు. యువతకు అవకాశాలు కల్పించడం, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, సమాచార సాంకేతిక రంగంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకుంటారు.తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండే నాయకత్వం కేటీఆర్ గారిది.అందుకే ఆయన జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, మొక్కల నాటడం, రోగులకు అవసరమైన సేవలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం మా పార్టీ సంప్రదాయం.కేటీఆర్ గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నాగండ్ల కోటి కూరాకుల బాలరాజు శీలంశెట్టి వీరభద్రం బిక్కసాని ప్రశాంత లక్ష్మి మచ్చ నరేందర్ ఊట్కూరీ రవికాంత్ బొమ్మెర రామ్మూర్తి మహమ్మద్ తాజుద్దీన్ దేవ భక్తిని కిషోర్ మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు బోజెడ్ల రామ్మోహన్ మాటేటి కిరణ్ షకీన పాషా సత్తార్మియా తొట్టి కొమురయ్య గొల్లపూడి రాంప్రసాద్ వాంకుడోత్ సురేష్ హెచ్చు ప్రసాద్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

మాదారం గ్రామంలో తాగునీటి సమస్య నివారణకు కృషి: సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) :జూలై 24:ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాల నేపథ్యంలో గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ తెలిపారు.శుక్రవారం సింగరేణి మండల ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించి తాగునీటి వనరులు, పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా అందిస్తున్న తాగునీటి సేవలను స్వయంగా పరిశీలించిన ఎంపీఓ, గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలను అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ, గ్రామంలో పాత బోర్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు, మంచి నీరు లభించే ప్రాంతాల్లో కొత్త నీటి వనరులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ నాయకులు అజ్మీరా నరేష్, గుర్రం నరసయ్య, కసాని లక్ష్మీనారాయణ, పంప్ ఆపరేటర్, మల్టీపర్పస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా కోరితే లాఠీచార్జీనా..?

పీ వై ఎల్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం – భూక్యా శివ నాయక్

నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : జులై 24 : నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఖమ్మం జిల్లాలోని అన్ని పాఠశాల కళాశాలను బందు నిర్వహించడం జరిగింది . రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జీ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు శివా నాయక్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి పోలీసు బలగాలతో అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో రాజ్యాంగాన్ని చేతబట్టి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటంతో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జీ చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడం ప్రజాస్వామ్య దేశానికి తగిన చర్య కాదని అన్నారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం లాఠీలతో సమాధానం చెప్పాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని, అలాంటి తీవ్రమైన వ్యవహారంలో బాధ్యత వహించాల్సిన కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవిలో కొనసాగడం సమంజసం కాదన్నారు. నైతిక బాధ్యతను స్వీకరించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శివ ఆరోపించారు. ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థలపై చూపుతున్న శ్రద్ధను విద్యార్థులు, యువత, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై చూపడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాసే విధంగా వ్యవహరించడం అత్యంత ప్రమాదకర ధోరణి అని పేర్కొన్నారు. ప్రజల గొంతును అణచివేయడానికి పోలీసు బలాన్ని ఉపయోగించడం సరైన విధానం కాదని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే గతంలో రైతాంగం సాగించిన చారిత్రాత్మక ఉద్యమాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతను సమీకరించి భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు , విద్యార్థులు, నెహ్రూ , గౌతమ్ , నవీన్ , వినయ్ , పద్మ , సుజాత , తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం "తెలంగాణ భవన్"లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఖమ్మంప్రజా నాయకుడు కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించిన పార్టీ శ్రేణులుభారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమ నిలయం, యువతకు మార్గదర్శి, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్ లో అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీశ్రీ తాతా మధుసూదన్ నాయకత్వంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ భవన్లో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యకర్తల ముక్తకంఠంతో చేసిన లాంగ్ లివ్ కేటీఆర్ జై కేటీఆర్ -- జై తెలంగాణ"జై బీఆర్ఎస్"నినాదాలతో తెలంగాణ భవన్ ప్రాంగణం హోరెత్తింది.ఈ వేడుకల సందర్భంగా మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి బానోత్ చంద్రావతి, పార్టీ ముఖ్య నాయకులు బెల్లం వేణు, శ్రీ ఉప్పల వెంకటరమణ మరియు తదితరులు మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వ పటిమను, దూరదృష్టిని కొనియాడారు: లి"తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చడంలో, ఐటీ మరియు పారిశ్రామిక రంగాలలో రాష్ట్రాన్ని గ్లోబల్ మ్యాప్పై నిలబెట్టడంలో కేటీఆర్ గారి పాత్ర చిరస్మరణీయం. స్వయం సమృద్ధి కలిగిన నాయకుడిగా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన చూపిన చొరవ అసామాన్యం. తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు నిరంతరం ప్రజాక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేటీఆర్ గారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి, సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరింత కాలం సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాంఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, నాయకులు ముత్యాల సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, ఉన్నం వీరేందర్, రావూరి శ్రీనివాసరావు, బిచ్చాల తిరుమలరావు, ముత్యాల వెంకటప్పారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, సద్దాం షేక్, మహమ్మద్ రఫీ, యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, గుడా సంజీవరెడ్డి, రమాదేవి, దరిపెల్లి వీరబాబు, కృష్ణ ప్రసాద్ (కే పి), బోడ మంచా నాయక్, చందు షేక్, రామ్మూర్తి , కొండల్ రావు, కోటేష్ యాదవ్, మట్టా వేంకటేశ్వరరావు, చీకటి రాంబాబు, బెల్లంకొండ గోపి, షారుఖ్ అర్ఫత్ మరియు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఎర్రవరం అంజిరెడ్డి నియామకం ....

అధిష్టానానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న కు ప్రతాపన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు.



24 కొందుర్గ్..కొందుర్గ్ మండలంలోని ఉత్తరాసి పల్లి గ్రామానికి చెందిన ఎర్రవరం అంజిరెడ్డి నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గా నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ అన్న చేతుల మీదుగా. నియామక పత్రం అందుకున్నారు ఎర్రవరం అంజిరెడ్డి గ్రామీణ ప్రాంతం వ్యవసాయ. కుటుంబంలో జన్మించిన ఆయన తన. చిన్న తనం నుండే అనగా తన విద్యాభ్యాసం చేసే రోజులలో నుండి విద్యార్థి సంఘం నాయకుడుగా విద్యార్థుల సమస్యలపై. రాజీలేని పోరాటం చేశారు ఆయన. మొదట గ్రామస్థాయిలో వార్డ్ సభ్యులుగా. రాజకీయ అరంగేట్రం చేశారు తదనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఏం ఎస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ లాంటి వివిధ పదవుల్లో పార్టీకి. ఎనలేని సేవలు చేశారు అనంతరం మండల ప్రాదేశిక ఎన్నికల్లో ఉత్తరాసిపల్లి యం.పి టి సి గా కాంగ్రెస్ పార్టీ కి గుర్తింపు గల నాయకుడిగా పనిచేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించినందుకు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజాది నేత ఎమ్మెల్యే శంకరన్న కు ఏ ఐ సి సి జనరల్ సెక్రటరీ చల్ల వంశీచంద్ రెడ్డి రంగారెడ్డి జిలా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ సభ్యులు మామిడి శామ్ సుందర్ రెడ్డి మరియు వివిధ మండలాల మండల అధ్యక్షులకు స్థానిక నాయకులకు పార్టీ సైనికులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి ఫరూఖ్ నగర్ నగర్ మండలం అధ్యక్షులు రాయికల్. శ్రీనివాస్ జిల్లేడు చౌదరి గూడెం మండల అద్యక్షులు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేకే కృష్ణ. గుట్ట రాజుమన్నే అశోక్ పొట్ట శివ ఏ. శ్రీనివాసు కాగిడల్లా మహేందర్ ప్రసాద్ పాల్గొనారు ..

# విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోంది పరీక్షల నిర్వహణ చేతగాని ప్రధాని మోడీ రాజీనామా చేయాలి

తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకుల డిమాండ్

నీట్ ప్రశ్న పత్రం లీకేజీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా

ఉస్మానియా యూనివర్సిటీలో సంఘీభావ ర్యాలీ




హైదరాబాద్:కేంద్రంలోని మోడీ సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు మండిపడ్డారు. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ కి బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు కందుల మధు, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్ ల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్తూ ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మంత్రి వర్గం నుంచి తొలగించి పేపర్ లీకేజీ కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రక్షణ సేన తరపున ప్రభుత్వం పై యుద్ధం చేస్తామని హెచ్చరించారు.

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం-కందుల మధు

మోడీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు కందుల మధు మండిపడ్డారు. సంఘటనకు బాధ్యత గా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణ చేతకాని కేంద్రం వైఖరి కారణంగా...విద్యార్థులు చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన విద్యార్థులపై మావోయిస్టులు, ఉగ్రవాదులపై పెట్టిన కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడి గుడి లో చోరీ జరిగిన, ప్రశ్నాపత్రాలు లీకైన మోడీ పట్టించుకోవటం లేదన్నారు. చేతకాని ఈ ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని కందుల మధు డిమాండ్ చేశారు.

### విద్యార్థులకు న్యాయం చేయకపోతే యుద్ధం తప్పదు- బొడ్డుపల్లి లింగం

దేశం లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలకు మోడీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా మారిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు బొడ్డుపల్లి లింగం విమర్శించారు. 2024 లో కూడా ఎన్టీఏ, యూజీసీ లు నిర్వహించిన పరీక్షలు లీకయ్యాయని గుర్తు చేశారు. పేపర్లు లీక్ చేస్తూ విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా విద్యార్థులు ధర్నా చేస్తుంటే వాళ్లను ఇష్టానుసారంగా కొడతారా అంటూ ప్రశ్నించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను బర్త్ రఫ్ చేసి.. భవిష్యత్ లో జరిగే పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు కేంద్రం భరోసా కల్పించాల్సిన అవసరముందన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం పై యుద్ధం తప్పదని బొడ్డుపల్లి లింగం హెచ్చరించారు.

### బాధ్యత విస్మరించిన కేంద్రం- అశోక్ యాదవ్

పరీక్షల నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతను విస్మరించిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు అశోక్ యాదవ్ అన్నారు. మోడీ ప్రభుత్వ ఘనకార్యంతో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా 21 మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తప్పిదాలను ప్రశ్నిస్తే...ప్రశ్నించిన వాళ్లను కట్టడి చేస్తున్నారని విమర్శించారు. జరిగిన తప్పిదాలకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని కోరారు. ర్యాలీలో గుమ్మడి క్రాంతి, సీహెచ్ భగత్ యాదవ్, కొప్పుల అర్జున్ , రాజ్ కుమార్ , కశ్యప్ యాదవ్, సాయి నేత, అకిల్ రెడ్డి, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్"

-జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా

-పోస్టర్ ఆవిష్కరించిన

టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ




ఖమ్మంజిల్లా అధ్యక్ష కార్యదర్శులులినానబాల రామకృష్ణఅర్వపల్లి నగేష్ఖమ్మంకేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకులు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం లోగల ప్రెస్ క్లబ్ లోవాల్ పోస్టర్ ఆవిష్కరణ ఫెడరేషన్ అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ,ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ, దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్ధిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని, అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, సామ్రాట్ గుప్తా, కిరణ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష అమరబోయిన ఉపేందర్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస్, నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, కార్యదర్శి కప్పల మధు గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, గుజ్జు గోపాలకృష్ణ, యాంకర్ కీర్తి, దుబ్బాక శ్రీను, ఎలిసేట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీక్లపై ప్రశ్నిస్తే ఉరేనా?.. విద్యార్థుల అణచివేతను ప్రతిబింబిస్తూ పీడీఎస్యూ




కల్లూరు. ప్రశ్నించే గొంతుకలను ఉరివేస్తున్న బీజేపీ ప్రభుత్వం: పీడీఎస్యూనీట్ పేపర్ లీకేజీ ఘటనపై ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతుకలను అణచివేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఉక్కుపాదంతో తొక్కుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పీడీఎస్యూ ఖమ్మ జిల్లా సహాయకార్యదర్శి దేశ ప్రజలకు పిలుపునిచ్చింది.నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగించడం, నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం పైన వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గవర్నమెంట్ కాలేజీ నుండి రింగ్ వరకు నిరసన తెలుపుతూ పీడీఎస్యూ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ తీస్తూ లి"ప్రశ్నించే గొంతుకలను ఉరివేస్తున్న బీజేపీ ప్రభుత్వం"లి అనే సందేశంతో, నీట్ పేపర్ లీకేజీల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ఉరిలో వేలాడుతున్నట్లుగా, అలాగే నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు జరుగుతున్న దృశ్యాలను ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ద్వారా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కళ్లకు విద్యార్థుల ఆవేదన కనిపించేలా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి శశికిరణ్ మాట్లాడుతూబీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నీట్ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీలు మూడుసార్లు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.ఈ ఘటనలకు బాధ్యులైన వారిలో బీజేపీతో సంబంధాలున్న వ్యక్తులు ఉన్నారనే ఆరోపణలు వచ్చినప్పటికీ, వారిని కాపాడేందుకే కేంద్ర ప్రభుత్వం అసలు దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అందుకే లీకేజీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ దాడులు చేస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా, శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులను కొందరు బీజేపీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో దేశద్రోహులు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది విద్యార్థి ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నమని విమర్శించారు. దేశ భవిష్యత్తు కోసం ప్రశ్నిస్తున్న విద్యార్థులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిపై నిర్బంధం ప్రయోగించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ చైనా బిస్కెట్లు "దేశద్రోహులుఅంటూ ముద్ర వేయడం వల్ల వాస్తవాలు మారవని నాయకులు పేర్కొన్నారు. బీజేపీ పార్టీ అంధభక్తులు విమర్శలను వినకుండా ప్రతి ప్రశ్నను దేశద్రోహంగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.దేశభక్తి అంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం కాదని, ప్రజల తరపున ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగా నిలదీయడమే నిజమైన దేశభక్తి అని వారు పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వంటి ఘటనల్లో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నప్పుడు, బాధ్యులు ఎవరు? ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏమి చేసింది? భద్రతా వ్యవస్థలు ఎందుకు విఫలమయ్యాయి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని "చైనా బిస్కెట్లు", "దేశద్రోహులు" అంటూ ముద్ర వేయడం కంటే, ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా వ్యక్తిగత దూషణలు చేయడం వాదనలో బలహీనతను మాత్రమే సూచిస్తుందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్నాపత్రాల లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ దాడుల కారణంగా మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం ప్రకటించాలని, తీవ్రంగా గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ దాడులకు ఆదేశాలు ఇచ్చిన, అమలు చేసిన పోలీసు మరియు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కుల కోసం ప్రశ్నించిన విద్యార్థులు, విద్యార్థి నాయకులపై నమోదు చేసిన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతుకలను అణచివేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు కల్లూరు మండల నాయకులు రియాజ్, సంధ్య, మహేష్ సాయి చరణ్, ఉదయ్, అనంద్, జోషి,తదితరులు పాల్గొన్నారు.విప్లవాభివందనాలతో,పీడీఎస్యూ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి శశి కిరణ్

## నేడు అరుణోదయ నాగన్న సంతాప సభ పోస్టర్ల ఆవిష్కరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : జూలై 24 : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలని కోరుతూ కారేపల్లి మండలం మాదారం, పేరుపల్లి గ్రామాల్లో గురువారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వై. ప్రకాష్ మాట్లాడుతూ, ఉద్యమమే ఊపిరిగా గత ఐదు దశాబ్దాలుగా శ్రమజీవులు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను పోరాటాల వైపు నడిపించిన గొప్ప ప్రజా కళాకారుడు, నిస్వార్థ జీవి, నిజమైన కమ్యూనిస్టు కామ్రేడ్ అరుణోదయ నాగన్న అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన దిశగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభకు కవులు, కళాకారులు, గాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వై. జానకి, కావేటి నాగేశ్వరరావు, గడ్డం వెంకన్న, నరేష్, సతీష్, నరసింహారావు, అలెం, గురవయ్య, సుగుణ, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.

బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని బీఎస్పీ తీవ్రంగా ఖండించింది. పజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసన తెలపడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఆ హక్కును అణచివేసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. ఈ నేపథ్యంలోబహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జ్ వట్టేపాక యాదగిరి,మామిడి స్టాలిన్, కత్తుల కాన్షిరామ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ రవి శంకర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజక వర్గ నాయకులు మర్రి శోభా,పట్టాల దినేష్,మధు యాదవ్, సుభాస్ చంద్రబోస్,గ్యార శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి . ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి.

లైన్‌వాడ యూపీహెచ్‌సీలో సీపీఎం సర్వే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .నల్లగొండ పట్టణంలోని లైన్‌వాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో ఖాళీగా ఉన్న డాక్టర్, కమ్యూనిటీ ఆర్గనైజర్, ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ తదితర పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లైన్‌వాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) ద్వారా నిర్వహిస్తున్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. ఇద్దరు డాక్టర్లు ఉండాల్సిన ఆసుపత్రిలో ఒక్క శాశ్వత డాక్టర్ కూడా లేకపోవడంతో, తాత్కాలిక డిప్యూటేషన్‌పై వచ్చిన డాక్టర్‌తోనే సేవలు కొనసాగుతున్నాయని, దీనివల్ల రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని తెలిపారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు కూడా ఖాళీగా ఉందన్నారు. అలాగే ఏఎన్ఎం, కమ్యూనిటీ ఆర్గనైజర్ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆరోగ్య సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ సుమారు 120 మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ, వారికి కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. నీటి సమస్య కారణంగా మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండి, ఆసుపత్రికి వచ్చిన వారే అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది యూనిఫాం మార్చుకునేందుకు డ్రెస్సింగ్ రూమ్ లేదని, నెలవారీ సమీక్ష సమావేశాలు నిర్వహించేందుకు మీటింగ్ హాల్, భోజనశాల, విశ్రాంతి గదులు వంటి కనీస మౌలిక వసతులు కూడా లేవని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సిబ్బంది సమర్థవంతంగా ఎలా పనిచేయగలరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, మీటింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం విద్య, వైద్య రంగాలపై నిర్వహిస్తున్న సర్వేలో వెలుగులోకి వస్తున్న సమస్యల ఆధారంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, దండంపల్లి సరోజ, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, కన్నెకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మండలం దత్తప్ప గూడెం గ్రామంలోని మాజీ ఎంపీటీసీ వెలుగు యాదయ్య పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ ఇటీవల మృతి.

కుటుంబ సభ్యులను పరామర్శించి సందీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో మాజీ ఎంపీటీసీ ఎలుగు యాదయ్య -- పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో, శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరమశించారు . ఈ సందర్భంగా సందీప్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే మనోబలం కలగాలని ఆకాంక్షిస్తూ, కాంగ్రెస్ పార్టీ , ప్రభుత్వం వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా కల్పించారు.

## సర్ కు మరో పది రోజులు గడువు ఉన్నందున ఇంకా దరఖాస్తులు ఇవ్వని ఓటర్లు వెంటనే బిఎల్‌ఓ లను సంప్రదించి దరఖాస్తులు ఇవ్వాలి.

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కు మరో 10 రోజుల గడువు ఉన్నందున ఇంకా దరఖాస్తులు ఇవ్వని ఓటర్లు వెంటనే బీ ఎల్ వో లను సంప్రదించి దరఖాస్తులు ఇవ్వాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. ఓటు హక్కు ఉన్న వాళ్లందరూ సర్ లో భాగస్వాములు కావాలని సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా( సర్ )పై ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిందనీ చెప్పారు. 2002లో చేపట్టిన తరువాత మళ్ళీ ఓటర్ జాబితా సమగ్ర సవరణ ఇప్పుడు నిర్వహిస్తున్నారనీ తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అని చెప్పారు. ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు అని ఎన్నికలు అంటే ఓటర్లు తప్పనిసరి అని తెలిపారు. అందుకే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలనీ స్పష్టం చేశారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు బీ ఎల్ వో లు ఇచ్చిన దరఖాస్తులు పూరించి ఇవ్వాలని సూచించారు. చదువుకున్నవాళ్లు ఆన్లైన్ లోనూ సార్ కాస్ దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టినందున ఓటర్లుగా మన బాధ్యత నెరవేర్చాలని సూచించారు. చనిపోయిన వారి ఓట్లు తొలగిస్తారని వివరించారు. రెండు చోట్ల ఓటు హక్కు ఉండటం నేరం అని తెలిపారు. సర్ ద్వారా డబుల్ ఓట్లు లేకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన ప్రయత్నం చేస్తున్నదని, ఓటర్లుగా మన బాధ్యత మనం నిర్వహించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు, బీ ఎల్ వో లను సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గం సమాచార హక్కు పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ గా కాసుల అజయ్ కుమార్ ను నియమించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కాస్టయ్యా అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో నల్గొండ సుధాకర్, రాంబాబు, వెంకయ్య, పిట్టల శంకర్, మేకల శివ, కృష్ణ, సతీష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ శవయాత్ర,దిష్టిబొమ్మ దగ్ధం

నారాయణపేట జూలై 24:విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ నిరసిస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడు తూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ జాబ్ కేలండర్ ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న రూ.11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు దిల్సుఖ్ నగర్, అశోక్ నగర్ లో నిరుద్యోగు లు వేలాది సంఖ్యలో ధర్నా లు చేస్తా ఉంటే రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర పోతావున్నా డనీ విమర్శించారు. ఈ పరిస్థితికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నారాయ ణపేట జిల్లా విద్యాసంస్థలో మౌలిక వసతుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించా రు. విద్యా రంగ సమస్య లను వెంటనే పరిష్కరించి, విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమా లను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి, కళాశా ల అధ్యక్షులు రోహిత్, తరుణ్ రవి,మేఘన, అక్షర కళాశాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి...బిజెపి లడాయి...ఫాస్టర్ విడుదల



నారాయణపేట జూలై 24: రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రం లో శుక్రవారం బి జె వి ఎం ఆధ్వర్యంలో ఫీజుల బకాయి...బిజెపి లడాయి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి జె వి ఎం జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ రాష్ట్రం లో 15,000 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయి లు విడుదల చేసే వరకు రోజు వారిగా ఉద్యమిస్తా మని తెలిపారు. ఉద్య మంలో భాగంగా రేపటి నుండి కళాశాలకు వెళ్లి ప్రతి విద్యార్థిని కలిసి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా సంత కాలు సేకరిస్తామని తెలిపా రు, అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలు,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలో. పట్టణ అధ్యక్షుడు జాజా పూర్ మణిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివా స్,మోహన్, కోశాధికారి మణి,చేతన్,డి. మణి , నవీన్ చామకూర,గోకుల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మన ఇల్లు - మన ఆరోగ్యం కార్యక్రమాన్ని అధికారులం దరూ విధిగా పాటించాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూలై 24: “మన ఇల్లు - మన ఆరోగ్యం” కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారు లందరూ తమ నివాసాల్లో దోమల వ్యాప్తికి అవకాశం లేకుండా పరిశుభ్రత చర్య లు తప్పనిసరిగా చేపట్టా లని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన క్యాంపు కార్యా లయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పూల కుండీలు, నీటి తొట్టిల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల లార్వా అభివృద్ధి చెంది, దోమల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం జిల్లా అధికా రులందరూ తమ తమ నివాసాల్లో “మన ఇల్లు - మన ఆరోగ్యం” కార్య క్రమాన్ని విధిగా నిర్వహిం చి, నీరు నిల్వ ఉండే ప్రదే శాలను పరిశుభ్రం చేయా లని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచా రం చేసి, ప్రతి కుటుంబం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పిలుపు నిచ్చారు.

## టి ఆర్ ఎస్ లో చేరిన సీనియర్ నాయకుడు



నారాయణపేట జూలై 24: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం విట్ల పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బండగొండ ఆశప్ప శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ లో చేరినారు. ఈ సందర్భంగా ఆశప్పను టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ పార్టీ లోకి సాధారంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతా పార్టీ విస్తరణ కు కృషి చేయాల నీ, విట్లపూర్ గ్రామ అభివృ ద్ధి కి కృషి చెయ్యాలనీ సూచించారు, ఈ కార్యక్ర మంలో దామరగిద్ద మండ ల పార్టీ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ గౌడ్,విట్లపూర్ గ్రామ టి ఆర్ ఎస్ నాయకు లు గుట్టల భీంశప్ప, గట్టల నర్సింహ, ఇడిగి జగదీష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# మందిపల్లి పాఠశాల వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీసు

మధ్యాహ్న భోజన మెనూ పాటించకపో వడంపై కలెక్టర్ ఆగ్రహం.

పంచాయితీ

రికార్డులు పరిశీలించిన కలెక్టర్




నారాయణపేట జూలై 24:నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మంది పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్దేశిత మెనూను పాటించ కపోవడంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశా లను ఆకస్మికంగా సందర్శిం చిన కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆ రోజు మెనూ ప్రకారం వెజిటేబుల్ కర్రీ, గుడ్డు, సాంబారు వడ్డించాల్సి ఉండగా, వంట ఏజెన్సీ నిర్వాహకులు కేవలం గుడ్డు, సాంబారు మాత్రమే తయారు చేసినట్లు గుర్తిం చారు. వెజిటేబుల్ కర్రీ ఎందుకు తయారు చేయలే దని నిర్వాహకులను ప్రశ్నిం చారు. విద్యార్థులకు అందిం చే ఆహారంలో కూడా నిర్ల క్ష్యం ప్రదర్శించడం ఏమా త్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, వంట ఏజెన్సీ నిర్వాహకులకు వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయున్నీ ఆదేశించారు. అంతకు ముందు పాఠశాలలో 4 వ తరగతి విద్యార్థులకు ఉపా ధ్యాయుడు చెబుతున్న గణితం పాఠ్యాంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో , కూడికలు తీసివేతలను బోర్డుపై చేయించి వారి సామా ర్థ్యాన్ని గుర్తించి అభినందిం చారు.

### ఫ్రైడే డ్రై డేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. గ్రామంలోని పలు నివాసాలను సందర్శించి నీటి తొట్టెలు, కుండీలు, నీరు నిల్వ ఉండే ప్రదేశా లను తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఏఎన్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, తొట్టెలు, కుండీల్లో ఎక్కువ రోజుల పాటు నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమల లార్వా పెరిగి దోమల సంఖ్య అధికమ య్యే అవకాశం ఉంటుం దని తెలిపారు. ఇళ్లలో, ఇంటి ఆవరణలో ఎక్కువ కాలం నీటిని నిల్వ ఉంచ కుండా జాగ్రత్తలు తీసుకో వాలని గ్రామస్తులకు సూచించారు.

### పంచాయతీ కార్యాలయ రికార్డుల పరిశీలన

మందిపల్లి గ్రామ పంచా యతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యా లయ రికార్డులు, జనన--మరణ ధ్రువపత్రాల నమోదులు, వివాహ రిజిస్ట్రేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగు తున్న నేపథ్యంలో కొత్త భవన నిర్మాణంపై సర్పంచ్, కార్యదర్శితో చర్చించారు. పంచాయతీకి ఇప్పటివరకు ఎంత నిధులు వచ్చాయి, వాటిని ఏ పనులకు విని యోగించారు, ప్రస్తుతం ఎంత నిధులు అందుబా టులో ఉన్నాయనే విషయా లను అడిగి తెలుసుకున్నా రు. 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయా అని కార్యదర్శిని ప్రశ్నించగా, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.11 లక్షలు అందాయ ని, 16వ ఆర్థిక సంఘం నిధులు ఇంకా విడుదల కాలేదని కార్యదర్శి వివరిం చారు. అలాగే పంచాయతీ కి ఉన్న ఆర్థిక వనరులు, ఆస్తి పన్ను, ఇతర ఆదాయ వనరులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రి య పురోగతిపై బీఎల్‌వోల ను అడిగి తెలుసుకున్నా రు. మొత్తం 1,058 మంది ఓటర్లలో మరణించిన 26 మంది పేర్లను తొలగించిన ట్లు, అలాగే 15 డబుల్ ఓట్లను గుర్తించి తొలగించి నట్లు బీఎల్‌వోలు తెలిపా రు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన 20 మంది మహిళల ఓట్ల ను కూడా తొలగించినట్లు వివరించారు. ఈ సందర్భం గా తొలగించిన మహిళలకు వారి మెట్టినింటి ప్రాంతంలో ఓటు నమోదు జరిగిందా లేదా అని కలెక్టర్ ప్రశ్నించా రు. అందుకు బీఎల్‌వోలు, వారి ఎపిక్ నంబర్లను పరిశీ లించిన తర్వాతే జాబితా నుంచి పేర్లు తొలగించిన ట్లు, మరో రెండు రోజుల్లో గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రి య పూర్తవుతుందని తెలిపారు. గ్రామంలోని బీసీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సురేందర్ రెడ్డి, గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, రోడ్డు సమస్యకు పరిష్కారం చూపేలా తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాల యాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైళ్లు, మీ సేవా దరఖాస్తులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతోందో, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారో తహసీ ల్దార్ సింధూజను అడిగి తెలుసుకున్నారు.

# విపక్షాలది చౌకబారు రాజకీయం
## కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు

నారాయణపేట జూలై 24:నీట్ వ్యవహారంపై పార్లమెంట్ లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా విపక్షాలు రాజకీయ లబ్ధికోసం రచ్చ చేస్తూ చౌకబారు రాజకీయం చేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురివింద తన నలుపు ఎరగనట్లు విపక్షాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు.విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేపర్ లీక్ అయితే పట్టించుకొని ఆయా పార్టీలు నేడు దేశంలో అరాచకం సృష్టిస్తున్నయని మండిపడ్డారు.కానీ నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకున్న అనవసర రాద్ధాంతం చేస్తూ దేశాన్ని అస్థిర పరచడానికి కుట్ర పన్నాయని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో టెన్త్ పేపర్ లీకేజీ అయినప్పుడు బాధ్యత వహించి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.కానీ విపక్షాల కుటిల రాజకీయాలను ప్రజలు గ్రహిస్తున్నారని తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఎల్ నినో ఎఫెక్ట్: రైతులు అప్రమత్తంగా ఉండాలి
## దుబ్బ తండా సర్పంచ్ మత్రు నాయక్, వ్యవసాయ అధికారులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : , జూలై 24: ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం పరిస్థితులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపైమండలంలోని దుబ్బ తండా గ్రామ పంచాయతీ అవరణంలో స్థానిక సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మత్రు నాయక్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో సాధారణ వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని కోరారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు ఆలస్యంగా పడటం లేదా తక్కువగా కురిసే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, నేల తేమను కాపాడే వ్యవసాయ పద్ధతులు పాటించాలని వివరించారు. అలాగే వ్యవసాయ శాఖ అందిస్తున్న సాంకేతిక సలహాలు, వాతావరణ హెచ్చరికలను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం సభ్యులు,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొని ఎల్ నినో ప్రభావంపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# గుట్టకింది అన్నారం గ్రామంలో
## తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి -- ఐద్వా డిమాండ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . .నల్లగొండ మండలంలోని గుట్టకింది అన్నారం గ్రామంలో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ అన్నారు. గ్రామంలో నిర్వహించిన సర్వే సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆమె, తాగడానికి, వంట చేసుకోవడానికి కూడా నీరు లేక మహిళలు, చిన్నారులు, వృద్ధులు కిలోమీటర్ల దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. గ్రామంలో వారానికి ఒక్కసారి లేదా అనియమితంగా మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని, దీంతో ప్రజలు గంటల తరబడి నీటి కోసం వేచి ఉండాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. కానీ ప్రజల కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఐద్వా ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా మహిళలపై నీటి భారం పెరిగి వారి ఆరోగ్యం, ఉపాధి, కుటుంబ జీవనంపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి తగినన్ని మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి, గ్రామానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. లేనిపక్షంలో గ్రామ ప్రజలను సమీకరించి ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి భాగ్యమ్మ సభ్యులు సైదమ్మ పార్వతమ్మ అంజమ్మ లింగమ్మ సత్తమ్మ జాత రజిత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

**పాలకవర్గంతో కలిసి ప్రతి ఇంటికి 6 మొక్కలు అందజేసిన సర్పంచ్ శ్రీరాములు**

కొత్తూర్ జులై 24 )పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ఇందుకోసం అందరూ కృషి చేయాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని మక్తగూడలో పాలకవర్గంతో కలిసి ఇంటింటికి ఆరు మొక్కలు సర్పంచ్ బోకుల శ్రీరాములు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవ మనుగడ సాఫీగా సాగాలంటే పర్యావరణం సమతుల్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్న రాజు,ఉప సర్పంచ్ రాములు గౌడ్, వార్డు సభ్యులు బోకుల రాజు,శ్రీను,నాయకులు లింగం, పాండు,శ్రీను,శ్రీశైలం,నరేష్,నజీర్,మల్లేష్,కుమార్,శేఖర్, ఖాదర్,చంద్రయ్య,కొమరమ్మ, సుజాత,ప్రభాకర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా
# జూలై 26న 'రిజర్వేషన్ డే' సభ

బహుజన సేన ఆధ్వర్యంలో కరపత్రం విడుదల



ఆమనగల్లు, జూలై 24 చత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 26న బాగ్‌లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న 'రిజర్వేషన్ డే' సభకు సంబంధించిన కరపత్రాన్ని బహుజన సేన జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా వర్కాల శేఖర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లు పలు రాష్ట్రాల్లో వివిధ రూపాల్లో నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఈడబ్ల్యూఎస్ పేరుతో అమలు చేస్తున్న రిజర్వేషన్ విధానం వల్ల బహుజన వర్గాలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.రిజర్వేషన్ పితామహుడిగా పేరుగాంచిన చత్రపతి సాహు మహారాజ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి వల్లే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు లభించాయని గుర్తు చేశారు. దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బహుజన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక పురోగతికి రిజర్వేషన్లు కీలకమని అన్నారు.జూలై 26న నిర్వహించే రిజర్వేషన్ డే సభకు విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల రాములు యాదవ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు బానావత్ హనుమంత్ నాయక్, రమేష్ నాయక్, కృష్ణా నాయక్, మైనార్టీ యువ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రఫీ, శివ, అలివేలు, నాగలక్ష్మి, జంగమ్మ, శివలీల తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**ప్రమాదాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**ప్రతి నెల మూడవ శుక్రవారం సమీక్ష**

**ఖమ్మం కార్పొరేషన్, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలు గుర్తించాలి**

**మున్సిపల్ ప్రాంతాల్లో శాస్త్రీయ పార్కింగ్ విధానం అమలు చేయాలి**

**రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, జూలై - 24::జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు.సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదిక కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన అన్ని రోడ్డు భద్రత పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల వార్షిక నిర్వహణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.పోలీస్ శాఖ సమర్పించిన గణాంకాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికీ దాదాపు ప్రతి రోజూ ఒకరు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు.ప్రాణాంతక ప్రమాదాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర చర్యలు అవసరమైన చోట్ల యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు.ప్రతి నెల మూడవ శుక్రవారం రోడ్డు భద్రత సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, పోలీస్, జాతీయ రహదారుల శాఖ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా రోడ్లను పరిశీలించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతిపాదనలు, ప్రణాళికలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.వేగ నియంత్రణ కోసం ప్రతిచోటా స్పీడ్ బ్రేకర్లకే పరిమితం కాకుండా, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో జిగ్‌జాగ్ ట్రాఫిక్ మూవ్‌మెంట్ వంటి ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ చర్యలను అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాధాన్యతా పనులపై నివేదిక ఇవ్వాలని సూచించారు.జాతీయ రహదారుల వెంట హోటళు ,, ధాబాల వద్ద ట్రక్కులు రోడ్లపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని పేర్కొంటూ, అలాంటి ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై పార్కింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి గట్టి సందేశం వెళ్లేలా వ్యవహరించాలని తెలిపారు. బెల్ట్ షాపులు, బార్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.జాతీయ రహదారులపై గుర్తించిన అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న యాక్సెస్ రోడ్లను తొలగించాలని, అనుమతులు లేని హోటళ్లు, ధాబాల వద్ద ఏర్పాటు చేసిన అక్రమ ప్రవేశ మార్గాలను కూడా తొలగించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే స్టాళ్లను సున్నితంగా తొలగించాలని, వీధివ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుంటూనే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించే ప్రాంతాల్లో వ్యాపారాలను నియంత్రించాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రెడ్‌జోన్ ప్రాంతాల్లో మాత్రం వీధి వ్యాపారాలను అనుమతించరాదని, అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని తెలిపారు.ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వీధి వ్యాపారాలను అనుమతించరాదన్నారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి అన్ని పట్టణ ప్రాంతాల్లో నో-వెండింగ్/రెడ్‌జోన్ ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో పార్కింగ్‌ను పూర్తిగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ, బెంగళూరులో అమలవుతున్న శాస్త్రీయ పార్కింగ్ విధానాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో కూడా అమలు చేయాలని సూచించారు. వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో దశలవారీగా స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ఈ చర్యలు నిషేధం కోసం కాదని, క్రమబద్ధీకరణ కోసమేనని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు, పెద్ద షాపింగ్ సముదాయాల వద్ద కూడా పార్కింగ్‌ను సక్రమంగా నియంత్రించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న రూ.1.50 లక్షల వరకు క్యాష్‌లెస్ అత్యవసర వైద్య చికిత్స సదుపాయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన తొలి గంటను 'గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఆ సమయంలో బాధితులకు వెంటనే చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ సి.హెచ్. రామ్మూర్తి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్‌ఏడి డి.ఆర్.ఎం.ఎస్ హరి బాబు, పోలీస్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కేటీఆర్
## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూరులో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత,మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**హాజరైన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకుడు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్**



కొత్తూర్ జులై 24 కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి తారక రామారావు జన్మదిన వేడుకలను మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత,మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,సీనియర్ నాయకుడు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై, కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడిగా కేటీఆర్ గుర్తింపు పొందారని అన్నారు.కేటీఆర్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాని, నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్,మాధవి గోపాల్ గౌడ్,ప్రసన్నలత యాదయ్య,మాజీ సర్పంచ్ వన్నం బాలరాజ్,మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్,గూడూరు మాజీ ఎంపిటిసి లక్ష్మణ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ రెడ్డి,కర్రోల లక్ష్మయ్య,దేశాల జైపాల్,జోగు బాలరాజ్,మధుసూదన్ రావు,జంగ గళ్ళ శివకుమార్, బ్యాగరి రాజు,కడాల శ్రీశైలం,పీర్లగూడెం శ్రీశైలం గౌడ్,కుమ్మరి వెంకటేష్, దేశాల భీమయ్య, ఆంజనేయులు,శ్రీను చారి, యాదయ్య,జంగయ్య యాదవ్,భాస్కర్ గౌడ్,బాలు,మేకల రాఘవేందర్ యాదవ్,రాము,కృష్ణ,చింటు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**నీట్ పేపర్ లీకేజీపై నిరసన.. విద్యార్థులపై లాఠీచార్జీని ఖండించిన యండి ఫరీద్**



ఆమనగల్లు, జూలై 24 నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా, అలాగే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎన్ఎస్‌యూఐ, డీవైఎఫ్ఐ పిలుపుతో ఆమనగల్లు లో విద్యాసంస్థల బంద్ విజయవంతం.శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థి నాయకులు విద్యాసంస్థలను సందర్శించి బంద్‌కు మద్దతు కోరగా పలు విద్యాసంస్థలు సహకరించాయి.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి యండి ఫరీద్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాహుల్ గాంధీపై జరిగిన నిర్బంధ చర్యలు, నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, వారి న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు మహేష్, శివ, సలీం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంతులాల్ పోడ్ తండ గ్రామపంచాయతీలో మెగా మెడికల్ క్యాంప్

**ఈ మెగా మెడికల్ క్యాంపుకు తండోపతండాలుగా తరలి వచ్చిన జనం**



తెలంగాణ బయ్యారం మండలం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీలో ఈరోజు సర్పంచ్ అండ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాని ఉద్దేశించి సర్పంచ్ గుగులోత్ మణి మాట్లాడుతూ వర్షాకాలం లో సిజినల్ వ్యాధులు విస్తరిస్తాయి కావున ప్రతి ఒక్క కుటుంబ సభ్యులందరూ ఈ మెగా మెడికల్ క్యాంపుకు వచ్చి మీకున్న ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు తెలియజేసి దానికి సంబంధించినటువంటి మెడిసిన్ తీసుకువెళ్లి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు తప్పకుండా మెడిసిన్ వాడాలని ఆమె అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తాయి కావున మీ ఇంటి ఆవరణలో వర్షపు నీరు కానీ మురికి నీరు నిల్వ ఉండకుండా ఉంచుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ మణి ఉప సర్పంచ్. మట్ల. కిషోర్ వార్డ్ మెంబర్స్ ఆశ వర్కర్స్. ఏఎన్ఎంస్. ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలని కలెక్టర్‌కు వినతి

**డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌తో ప్రజల ప్రాణాలకు ముప్పు.. సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్**



ఆమనగల్లు, జూలై 24 రంగారెడ్డి జిల్లాఆమనగల్లు పురపాలక సంఘం 13వ వార్డు పరిధిలోని సర్వే నంబర్ 662/ఆ/2లో చట్టవిరుద్ధంగా డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, రాతిగుట్టల తొలగింపు, అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిని తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో, సంబంధిత శాఖల అనుమతులు, పర్యావరణ అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి, గనుల శాఖ, పేలుడు పదార్థాల వినియోగానికి సంబంధించిన చట్టబద్ధ అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పేలుళ్ల కారణంగా శబ్ద, దుమ్ము కాలుష్యం పెరిగి స్థానిక ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని, పేలుళ్ల సమయంలో రాళ్లు ఎగిరిపడే ప్రమాదంతో పాటు ఇళ్లలో కంపనలు ఏర్పడి గోడలకు పగుళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు.బ్లాస్టింగ్‌కు ముందు ప్రజలను అప్రమత్తం చేయకపోవడం, భద్రతా చర్యలు పాటించకపోవడం వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు, వ్యవసాయ భూములు, పర్యావరణ సమతుల్యతపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 662/ఆ/2లో జరుగుతున్న డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, మైనింగ్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేసి, రెవెన్యూ, మైనింగ్, పోలీసు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సంయుక్త విచారణ నిర్వహించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించినట్లు తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానిక ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో జంతుక శివ, పులికంటి మహేష్, గోరేటి జగన్, వంకశ్వరం బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల మోములో ఆనందం.. ‘బొబ్బ’ చారిటబుల్ ట్రస్ట్ విద్యా కానుక

కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా ‘గిఫ్ట్ ఏ స్మైల్’

రూ. 3 లక్షల విలువైన 5000 నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సుల పంపిణీ

చందానగర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమం

మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి సేవా దృక్పథంపై సర్వత్రా హర్షం



చందానగర్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చేపట్టిన ‘గిఫ్ట్ ఏ స్మైల్’ కార్యక్రమం చందానగర్ డివిజన్‌లో అంబరాన్నంటింది. సామాజిక బాధ్యతలో ఎప్పుడూ ముందుండే మాజీ కార్పొరేటర్, ‘బొబ్బ చారిటబుల్ ట్రస్ట్’ డైరెక్టర్ బొబ్బ నవత రెడ్డి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. నాయకుడి జన్మదినాన్ని పేదలకు ఉపయోగపడేలా అర్థవంతంగా జరుపుకోవాలన్న సంకల్పంతో.. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ. 3 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భారీ ఎత్తున విద్యా సామగ్రిని బహుమతిగా అందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బొబ్బ నవత రెడ్డి, బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ తీసుకున్న ఈ ప్రత్యేక చొరవ పట్ల స్థానికంగా విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఐదు పాఠశాలలు.. 600 మంది విద్యార్థులుఈ పంపిణీ కార్యక్రమానికి మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి చందానగర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలను ఈ ‘గిఫ్ట్ ఏ స్మైల్’ కోసం ఎంపిక చేశారు. ఎం.పి.పి ఉర్దూ మీడియం స్కూల్, వేముకుంట, ఎం.పి.పి తెలుగు మీడియం స్కూల్, వేముకుంట,వేమన వీకర్ సెక్షన్ ఎం.పి.పి స్కూల్, శివాజీ నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఇందిరా నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఈ ఐదు పాఠశాలల్లో చదువుకుంటున్న సుమారు 600 మంది విద్యార్థులకు 5000 కు పైగా నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సులను (ఒక్కో బాక్సులో 2 పెన్నులు, ఒక పెన్సిల్, స్కేల్, షార్పనర్, రబ్బర్) ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. నాణ్యమైన విద్యా సామగ్రి ఉచితంగా దక్కడంతో పేద విద్యార్థుల మోహాల్లో చిరునవ్వులు విరబూశాయి.ఆదర్శంగా ‘బొబ్బ చారిటబుల్ ట్రస్ట్’ సేవలుపేదరికంలో ఉన్న విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కొనియాడారు. ఈ బృహత్తర కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ శర్మ, రాజన్న, ఎం.డి సలీం, చందర్ రావు, నగేష్ రెడ్డి, ప్రమోద్, అంజి, శేఖర్, వంశీ రెడ్డి, రామా రావు, అనంత రెడ్డి, శభన, సునీత, శ్రీనులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు అడ్డుకట్ట -- అర్హులైన బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలి.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ..మహిళల్లో అధికంగా కనిపిస్తున్న క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. ఈ వ్యాధిని సమర్థవంతంగా నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. రాహుల్ మాట్లాడుతూ, కౌమార దశలో, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ సురక్షితమైనదని, ప్రభావవంతమైనదని, దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యంగా 8వ, 9వ, 10వ తరగతుల్లో చదువుతున్న అర్హత కలిగిన బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా పొందేలా చూడాలని విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఆయన కోరారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌కు రూ.10,000కు పైగా ఖర్చు అవుతుండగా, ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచిందని తెలిపారు.అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్మూలనకు ప్రతి కుటుంబం సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. రాహుల్ పిలుపునిచ్చారు.

## కారేపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్





ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : జూలై 24 : సింగరేణి మండలం కారేపల్లి టౌన్‌లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ సేవలు విశేషమని, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంకుడోత్ జగన్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డొంకనా రవీందర్, తాత ఎంకన్న , మాజీ సర్పంచ్‌లు బన్సీలాల్,మోహన్,సమ్మయ్య,గంగారబోయిన సత్యం,స్వామి, యుగంధర్, శ్రీకాంత్,తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు , యువజన నాయకులు ఆదేర్ల నాగి, గంగారబోయిన మురళి,సంపత్,వికాస్, సన్నీ తదితరులు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## రేలకాయలపల్లి ఏకలవ్య మోడల్ పాఠశాల - కళాశాలలాను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ఎంపీడీవో

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - విద్యే భవిష్యత్తు కు బంగారు బాట

సింగరేణి ఎంపీడీవో బానోత్ పద్మ



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : జులై 24 : మండలంలోని కాయలపల్లిలో గల ఏకలవ్య మోడల్ పాఠశాల--కళాశాల మండల ఎంపీడీవో బానోత్ పద్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, వసతి, పరిశుభ్రత, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు,సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంపీడీవో వారితో మమేకమై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చదువే పేదరికాన్ని దూరం చేసే శక్తివంతమైన ఆయుధం అన్నారు.ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో పుస్తక విజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ప్రతి విద్యార్థికి కూడా అవసరం అన్నారు. క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, సమయపాలన విజయానికి పునాదులు. చెడు వ్యసనాలకు, దారి తప్పించే అలవాట్లకు దూరంగా ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని తెలిపారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం,చదువు, క్రమశిక్షణ విషయంలో రాజీ పడొద్దని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తేజావత్ సునీత,రమేష్, పంచాయతీ కార్యదర్శి,కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అను సుశీల్, ఉపాధ్యాయులు, వార్డెన్ కిలోత్ శ్రీనివాస్, మెస్ ఇంచార్జ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు... కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

బెజ్జంకి, జూలై 24( బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)



జన్మదినాన్ని పురస్కరించుకుని బెజ్జంకి మండలంలో బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు విశేషమని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకట సాయి నగర్ కాలనీలో బాక్స్ కల్వర్ట్ ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24:-రామంతపూర్ భగాయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన బాక్స్ కల్వర్ట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన కమిటీ సభ్యులు, గౌరవ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, కొన్ని వీధుల్లో డ్రైనేజీ లైన్ల పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, అవసరమైన నిధులను మంజూరు చేయించి అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎండి జాంగీర్, డాక్టర్ బి.వి. చారి, కాలనీ అధ్యక్షుడు ఎ. విజయేందర్ రెడ్డి, సర్వ సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, సంజీవ్, శివశంకర్, ఆర్. గోవింద్, జి. అశోక్, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, కే. నవీన్ కుమార్, భూపతి నరసింహ గౌడ్, విద్యాసాగర్, రామకృష్ణ, వి. శివకుమార్, ఎం. ఐలేష్ యాదవ్, బి. చలపతిరావు, బి. రాములు గౌడ్, ఎం. రమేష్ యాదవ్, రమేష్ శెట్టి, హరీష్, వేణుగోపాల్ రెడ్డి, సోమేష్, రాములు, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

షాద్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు

నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ శ్రేణుల వేడుకలు

షాద్ నగర్ పార్టీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు

కేటీఆర్ పనితీరు నేటి యువతకు ఆదర్శనీయమని కొనియాడిన వై. అంజయ్య యాదవ్



)బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు షాద్ నగర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అంజయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు కేకులు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దావఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్ లను పంపిణీ చేశారు. దవఖాన ఆవరణలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ పదేళ్ళ కేసీఆర్ పాలనలో కేటీఆర్ పాత్ర వెలకట్టలేనిదని, తెలంగాణ రాష్ట్ర యువత కోసం ఆయన కృషి, పనితీరు ప్రతి నాయకుడికి ఆదర్శనీయమని కొనియాడారు. నేటి ఆధునిక సమాజానికి అనుగుణంగా ఆయన ఆలోచించే విధానం మన రాష్ట్ర అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన స్ఫూర్తి, ప్రేరణ నేటి తరం యువతకు ఎన్నో విలువైన అంశాలను వివరిస్తుందని చెప్పారు. కేటీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, జన్మదిన వేడుకలకు నియోజకవర్గంలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే కేటీఆర్ జన్మదిన సందర్భంగా గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. పార్టీ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ సహకార యూనియన్ కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ స్త్రీ శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ లైబ్రరీ చైర్మన్లు, మండల, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మురికిపూడి ప్రసాద్ సీఆర్పీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ

### వాట్సాప్‌లో బ్లూ టిక్ ఆఫ్ చేసి, ఫోన్ ఎత్తకపోవడం జవాబుదారీతనం లోపానికే నిదర్శనం

### నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై 1902, అత్యవసర సమస్యలైతే 1100 ద్వారా పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయాలి



చిలకలూరిపేట: జూలై-24( ఎన్ వై రాజు)రాష్ట్రంలో ఉన్నతాధికారుల నుంచి దిగువ స్థాయి అధికారుల వరకు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన బాధ్యత ఉందని సీఆర్పీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మురికిపూడి ప్రసాద్ పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రజలు తమ సమస్యలను వాట్సాప్ సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ, పలువురు అధికారులు వాట్సాప్‌లో రీడ్ రిసీట్స్ (బ్లూ టిక్)ను ఆఫ్ చేసి, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దీంతో ప్రజలు పంపిన సందేశాలను అధికారులు చదివారా లేదా అన్నది కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.ఈ విధానం వల్ల ప్రభుత్వం అమలు చేస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ లక్ష్యం దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఫోన్‌కు స్పందించకపోవడం, వాట్సాప్ సందేశాలను పట్టించుకోకపోవడంతో ప్రజలు తప్పనిసరిగా అధికారులను నేరుగా కలిసి తమ సమస్యలను వివరించాల్సిన పరిస్థితి వస్తోందన్నారు.ప్రజలు నేరుగా కలిసినప్పుడు “వాట్సాప్ చూడలేదు”, “సందేశం గమనించలేదు” అంటూ అధికారులు బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడం, కాల్స్ ఎత్తకపోవడం ప్రజాసేవ పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేసే అధికారులు, ఫోన్ కాల్స్‌కు స్పందించని అధికారులు, వాట్సాప్‌లో పంపిన సందేశాలను పట్టించుకోని అధికారులపై ప్రజలు 1902 పీజీఆర్ఎస్ హెల్ప్‌లైన్ ద్వారా లేదా అత్యవసర సమస్యలైతే 1100కు ఫిర్యాదు నమోదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఫిర్యాదు చేసే సమయంలో సంబంధిత అధికారికి ఎప్పుడు ఫోన్ చేశారో తెలిపే కాల్ లాగ్‌లు, ఎప్పుడు వాట్సాప్ సందేశం పంపారో తెలిపే స్క్రీన్‌షాట్లు, ఇతర ఆధారాలను జతచేస్తే విచారణకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఫిర్యాదు నమోదు అనంతరం సంబంధిత శాఖ గ్రీవెన్స్ పరిష్కార అధికారి విచారణ జరిపి, అవసరమైతే ఉన్నతాధికారుల స్థాయికి కూడా ఫిర్యాదును ఎస్కలేట్ చేసే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం అధికారులు ప్రజల ఫోన్ కాల్స్‌కు, వాట్సాప్ సందేశాలకు నిర్దిష్ట గడువులో స్పందించేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించాలని మురికిపూడి ప్రసాద్ డిమాండ్ చేశారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.